**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 | సంచిక : 358 | శుక్రవారం, మార్చి 22, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2


## కాంగ్రెస్‌లో జూనియర్‌ని..
# నేనెలా సీఎం అవుతా: పొంగులేటి

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో నేను చాలా జూనియర్‌ని.. తాను ఎలా ముఖ్యమంత్రిని అవుతానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎవరికి తోచిన విధంగా వాళ్లు వార్తలు రాసుకుంటున్నారని అన్నారు. ఆయన గురువారం మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడారు. 'ముఖ్యమంత్రి అవుతానని నేను అనుకుంటే అది బుద్ధి తక్కువ అవుతుంది. తెలంగాణలో 11కు పైగా ఎంపీ సీట్లు ఈజీగా గెలుస్తాం. 3 సీట్లలో పోటాపోటీ ఉంటుంది. బీజేపీ 2 ఎంపీ సీట్లు గెలుస్తుంది. బీఆర్ఎస్ 1 లేదా రెండు ఎంపీ సీట్లు గెలిచే ఛాన్స్ ఉంది. రాష్ట్రంలో సాగునీటి కొరతకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం. కాళేశ్వరం ప్రోజెక్టు 3 పిల్లర్లతో డ్యామేజ్ ఆగదు. మొత్తం ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉంది. కాళేశ్వరంలో నీటిని స్టోర్ చేయాలని బీఆర్ఎస్ మమ్మల్ని తప్పుదోవ పట్టిస్తోంది. రాష్ట్రంలో త్రాగునీరు కొరత లేకుండా చూస్తున్నాం. నీటి కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారు. మేము ఇంకా గేట్లు ఎత్తలేదు. గేట్లు ఎత్తితే బీఆర్ఎస్ ఖాళీ అవుతుంది. మా ప్రభుత్వాన్ని



పడగొడతామని బీఆర్ఎస్ రెచ్చగొడుతుంది' అని మంత్రి పొంగులేటి అన్నారు.

# వైద్య, ఆరోగ్యశాఖలో కొలువులకు ఓకే..

### ఆర్థికశాఖ ఉత్తర్వులు .. అత్యధికంగా డీఎంఈ పరిధిలో 3,235 డాక్టర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సులు తదితర పోస్టులు ఖాళీ

హైదరాబాద్: వైద్య, ఆరోగ్య శాఖలో 5,348 ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసేందుకు ఆర్థిక శాఖ అనుమతించింది. ఈ మేరకు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పోస్టులను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్, నోటిఫికేషన్ త్వరలోనే విడుదల చేస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నా, ఎన్నికల తర్వాతే నోటిఫికేషన్ ఉండొచ్చని వైద్యశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు నోటిఫికేషన్ విడుదల చేయాలంటే ఈసీ అనుమతి తప్పనిసరి కావడంతో దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అధికారులు చెబుతున్నారు. అత్యధికంగా వైద్య విద్యా సంచాలకుల (డీఎంఈ) విభాగం పరిధిలో 3,235 పోస్టులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో 1,255, ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో 575, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో 11, ఆయుష్ విభాగంలో 26, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం)లో 34, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి పరిధిలో 212 పోస్టులు భర్తీ చేస్తారు.





### కేజ్రీవాల్ కు షాకిచ్చిన హైకోర్టు.. ఈడీ అరెస్ట్ చేయకుండా ఆదేశించలేమని స్పష్టీకరణ

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టులో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్ చేయకుండా ఆదేశాలను ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈడీ తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ హైకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను హైకోర్టు ఈ ఉదయం విచారించింది. లిక్కర్ స్కామ్ లో కేజ్రీవాల్ పాత్రకు సంబంధించిన ఆధారాలు ఇవ్వాలని ఈడీని హైకోర్టు ఆదేశించింది. దీంతో ఈడీ తరపు న్యాయవాదులు ఆధారాలను కోర్టుకు సమర్పించారు. ఈడీ అందించిన ఆధారాలను కోర్టు పరిశీలించింది. వాదనల సందర్భంగా ఈడీ తమ వాదనలను వినిపిస్తూ... కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయాలనే ఉద్దేశంతో తాము సమన్లు జారీ చేయడం లేదని తెలిపింది. అయితే, రానున్న రోజుల్లో ఏదైనా జరగొచ్చని చెప్పింది. ఈ నేపథ్యంలో, కేజ్రీవాల్ ను ఈడీ అరెస్ట్ నుంచి రక్షించడానికి ఆదేశాలు ఇవ్వలేమని తెలిపింది. కేసు ప్రస్తుత పురోగతి దృష్ట్యా ఇప్పుడు తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 22కు వాయిదా వేసింది.

# మల్కాజ్‌గిరిలో నా గెలుపు... సీఎం స్థాయికి ఎదిగేలా చేసింది: రేవంత్

### సీఎంగా మాట్లాడగలుగుతున్నానంటే ఆ గొప్పతనం మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజలదేనని వ్యాఖ్య
### ఆనాడు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు మాత్రం తనను భుజాలపై మోసి ఎంపీగా గెలిపించారన్న సీఎం
### కేంద్రంతో సఖ్యతగా మెలిగి స్కైవేలు నిర్మించుకుంటున్నామని వెల్లడి

మల్కాజ్‌గిరిలో తన గెలుపు... తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... తాను సీఎంగా ఇప్పుడు ఇక్కడ మాట్లాడగలుగుతున్నానంటే ఆ గొప్పతనం మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలదే అన్నారు. ఆనాడు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు మాత్రం తనను భుజాలపై మోసి ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపించారని గుర్తు చేసుకున్నారు. 2,964 బూత్‌లలో ప్రతి బూత్‌లో ఒక సైనికుడిలా కార్యకర్తలు పని చేశారన్నారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్‌గిరి అని... నాటి మల్కాజ్‌గిరి గెలుపు తాను ఈ స్థాయికి ఎదిగేందుకు దోహదపడిందన్నారు. కేసీఆర్ పతనం 2019 మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచే ప్రారంభమైందన్నారు. తాము 100 రోజులు పూర్తిగా పాలన పైనే దృష్టి సారించామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసుకుంటున్నామన్నారు.



**కేంద్రంతో సఖ్యతగా మెలిగి స్కైవేలు నిర్మించుకుంటున్నాం**

మల్కాజ్‌గిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా మెలిగి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా... జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యలు తీరాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రమంతా తుఫాను వచ్చినట్లు గెలిచినా మల్కాజ్‌గిరి లోక్ సభ స్థానంలో మాత్రం ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. ఏడు అసెంబ్లీ స్థానాల్లో నాలుగింట గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేదన్నారు. అందుకే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలన్నారు. అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మనకు అవకాశం వచ్చిందని... పార్లమెంట్‌తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలన్నారు. పార్టీ అభ్యర్థులను హోలీ పండుగ నాడు అధిష్ఠానం ప్రకటిస్తుందని తెలిపారు.



## దెబ్బతిన్న పంటలకు
# నష్టపరిహారం ఇవ్వాలి

### బీజేపీ ఎంపీ బండి సంజయ్ .. వడగళ్ల బాధిత రైతులకు పరామర్శ

ముస్తాబాద్/గంభీరావుపేట(సిరిసిల్ల): వడగళ్లు, ఇతర ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని, ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో సర్వేలు, సమీక్షలు, నివేదికల పేరుతో కాలయాపన చేయొద్దన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట, ముస్తాబాద్, పోతుగల్, గన్నెవారిపల్లెల్లో ఇటీవల వడగళ్లు, అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను బండి సంజయ్ బుధవారం పరిశీలించి, రైతులను ఓదార్చారు. గత ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలుచేసి ఉంటే ఇప్పుడు అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడేవారు కాదని అభిప్రాయపడ్డారు. పంటల బీమా పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పుడయినా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయకుండా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.25 వేల పరిహారం చెల్లించాలని కోరారు. ఎన్నికల కోడ్ వచ్చిందన్న కారణం చెప్పకుండా.. రైతులను ఆదుకునేందుకు ఎన్నికల కమిషన్‌తో మాట్లాడి సాయం చేయాలని సూచించారు. కాగా, ఈ ప్రభుత్వమైనా ఫసల్‌బీమాను అమలు చేస్తుందో.. లేదో చెప్పాలని కోరారు. కౌలు రైతులకు రూ.12 వేల సాయంపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్తంభం కూలి మృతిచెందిన ముస్తాబాద్‌కు చెందిన రైతు ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సిరిసిల్ల బీజేపీ ఇన్‌చార్జి రాణిరుద్రమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి, పలువురు స్థానిక నేతలు బండి సంజయ్ వెంట ఉన్నారు.

# హామీలపై బదులిచ్చాకే బస్సు ఎక్కు.. జగన్ కు చంద్రబాబు సవాల్

గత ఎన్నికల హామీలను తుంగలో తొక్కి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు జగన్ బస్సు యాత్ర చేపడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. ఇంతకుముందు ఇచ్చిన హామీలపై బదులిచ్చాకే బస్సు ఎక్కాలంటూ జగన్ కు సవాల్ విసిరారు. 99 శాతం హామీలను అమలు చేశామని అధికార పార్టీ నేతలు చెప్పుకుంటున్నారని, వాస్తవంలో మాత్రం 99 హామీలపై ప్రజలను జగన్ ఏమార్చారని చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. 'హామీల అమలు ఓ బూటకం.. విశ్వసనీయతపై జగన్ కబుర్లు అతిపెద్ద నాటకం' అంటూ గురువారం



చంద్రబాబు ట్వీట్ చేశారు. ఐదేళ్ల పదవీకాలాన్ని విధ్వంసాలకు, దోపిడీకి, కక్షా రాజకీయాలకు వెచ్చించారని జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. జగన్ ఇచ్చిన 99 హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదంటూ నారా లోకేశ్ చేసిన వీడియో ట్వీట్ ను చంద్రబాబు రీట్వీట్ చేశారు. ఈ ట్వీట్ లో జగన్ పై లోకేశ్ విమర్శలు గుప్పించారు. గత శాసన సభ, లోక్ సభ ఎన్నికల ప్రచారంలో జగన్ ఇచ్చిన హామీలకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్ ను పొందుపరిచారు. 'జగన్ రెడ్డి 99 మోసాలు.. ఏమార్చిన 99 హామీలు' అంటూ లోకేశ్ ఈ వీడియోను పోస్ట్ చేశారు. దీనికి 'హామీలు నెరవేర్చి ఓట్లు అడగడానికి వస్తా అన్నావ్.. ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్తావ్ జగన్. అయినా పరదాలు ఉండగా నీకేంటి సిగ్గు!' అంటూ లోకేశ్ ఎద్దేవా చేశారు

## చంద్రబాబు మోసాలను
## ప్రజలు గ్రహించారు కాబట్టే 2019లో ఓడించారు: సజ్జల

సీనియర్ పాత్రికేయుడు విజయబాబు రచించిన 'మహాదోపిడీ' అనే పుస్తకాన్ని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నేడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు మోసాలను ప్రజలు గ్రహించారు కాబట్టే 2019లో ఓటుతో బుద్ధి చెప్పారని వివరించారు. జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి చంద్రబాబు ఏ విధంగా దోపిడీ సాగించారో అందరికీ తెలుసని అన్నారు. చంద్రబాబు వ్యవస్థలను ఎలా మేనేజ్ చేస్తాడన్న విషయాన్ని 'మహాదోపిడీ' పుస్తకంలో రచయిత విజయబాబు చక్కగా వివరించారని సజ్జల పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులను చంద్రబాబు దోచుకున్న విధానాన్ని కూడా ఈ పుస్తకంలో స్పష్టంగా తెలియజేశారని వివరించారు. రాజకీయం అంటే దోపిడీ అన్నట్టుగా చంద్రబాబు పాలన సాగిందని సజ్జల విమర్శించారు. దేశానికి అవినీతిని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు తప్ప మరొకరు కాదని అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు దృష్టంతా మళ్లీ అధికారం చేజిక్కించుకోవడంపైనే ఉందని, అందుకోసం పవన్ కల్యాణ్ ను, బీజేపీని వాడుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు అధికారం కోసం చివరి ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు.



# జీర్ణించుకోలేనీ అభిమానులు

# పత్రిక ప్రకటన లో ఆవేదన వ్యక్తం



జన సముద్రం న్యూస్, తేదీ 21 అల్లూరి జిల్లా,డి.ఎం. స్వామీ జిల్లా ఇంఛార్జి గతంలో కలిసి ఉన్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఐదు సంవత్సరాలు పనిచేసి ఎంతో మంచి పేరు తెచ్చుకున్న పసుపులేటి కి జరిగిన అన్యాయం జీర్ణించుకోలేకపోతున్న అభిమానులు,, వారిలో ప్రశ్న! ఎందుకిలా జరిగింది. దీని వెనక ఏ కుట్ర జరిగింది. అభిమానులు ఆలోచనలు పడ్డారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో వారితో పరిచయము ఉ న్న వ్యక్తి,, ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రాలో ఉన్న,,ఖమ్మం జిల్లాలో ఉన్నా ప్రజలతో మంచి సంబంధం కలిగిన వ్యక్తి, అల్లూరి జిల్లాలో 22 మండలాల్లోఎంతో బంధు వర్గం , అభిమానులు కలిగిన వ్యక్తి. అందరికీ తెలిసిన నాయకులు . పార్టీ గుర్తించి సీటు ఇవ్వకపోవడంలో అభిమానులకు ఘోర నిరాశ కలుగుతుంది. ఎందుకంటే ,స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో పనిచేసిన వ్యక్తిగా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి విషయంలో తన వంతు తాను కృషి చేసిన వ్యక్తి. కుటుంబంలో దాదాపు 15 మంది మెడికల్ ఆఫీసర్స్ఉన్నారు. బలమైన బంధు వర్గం ఉంది ,, కుటుంబంలో అన్నదమ్ములవిషయము ,,కక్ష సాధింపుతో సస్పెండ్ చేసిన మౌనం వహించి పార్టీ గౌరవ మర్యాదలు గూర్చి ఎవరిని నిందించ లేదు. బాలరాజు గూర్చి అధిష్టానమునకు తప్పుడు ప్రసారాలు తెలియజేస్తున్న ఎవరినీ అవమానపరచకుండా,, పార్టీలో కొనసాగుతున్నారు .అధిష్టానం గుర్తించి,,2024,, సంవత్సరములో జరిగే ఎన్నికలలో బాలరాజుకి టికెట్ ఇచ్చి అభిమానుల గుండెల్లో సంతోషాన్ని నింపుతారని. ఎదురు చూసిన ప్రతి అభిమాని గుండెలో నిరాశతో,ఆవేదన,, మిగిలింది .ఎంతవరకుఇదీ న్యాయమో !!అధిష్టానమే ఆలోచించాలి.!! వైయస్ జగన్మోహన్ రెడ్డి పునరా ఆలోచన చేయాలి!!విలువలు ఉన్న వ్యక్తులకు,, ప్రజలతో పరిచయం ఉన్నా వ్యక్తులకు టికెట్ ఇస్తే ప్రజలు ఎక్కువగా ఆదరిస్తారు. ప్రజలు మరలా అవకాశం ఇస్తారని ఆవేదన తెలియజేస్తున్నారు. సొంత పార్టీ లో వ్యతరేకముగా పని చేస్తున్న వారు ఉన్న! ధైర్యం గా నిలబడి అభిమానులు నిరాశ చెందవద్దని పార్టీకి కట్టుబడి ఉండాలనీ అభిమానులను ప్రోత్సహిస్తూ పార్టీలో కొనసాగుతున్నారు వైసిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన. నియోజకవర్గంలో సీటు ఇవ్వని లోటు స్పష్టంగా ప్రజలు గుర్తించి ఆవేదన. చెందుతున్నారు. ఈ ఆ వేదనలో ప్రజలు ఎటువైపు వారి అభిమానాన్ని తెలియజేస్తారో తెలియని గందరగోళంలో ఉంది. ప్రజల నాడిని గుర్తించలేరుఎవరూ!! ఇప్పటికైనా మంచి ఆలోచనతో ఎవరికీ తెలియని వారికి సీట్లు ఇచ్చి ,, అభిమానుల ,,గుండెల్లో అభిమానాన్ని కోల్పోకుండా"" పనికొచ్చే వారికి కష్టపడే వారికే అవకాశం ఇస్తే మంచిదని ప్రజలు కోరుతున్నారు.

## అధికారం శాశ్వతం కాదు

## ప్రతిపక్ష పార్టీల వ్యక్తులపై వారి ఆస్తులపై దాడులు సరికాదు

### మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు



జనసముద్రంన్యూస్, మార్చి 21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. రాజకీయాల్లో అధికారం ఎవరికీ శాశ్వతం కాదని నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త ఈర్ల సురేష్ కారు ని అధికార పార్టీ కి చెందిన కొంతమంది వ్యక్తులు తగులబెట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్ష పార్టీల వ్యక్తులపై వారి ఆస్తులపై దాడులు సరికాదన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారం కోల్పోయిన రోజున ప్రస్తుత అధికార పార్టీ నాయకుల యెక్క పరిస్థితి ఏమిటో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అధికార పార్టీ వారు ప్రతిపక్ష పార్టీల వ్యక్తులపై దాడులు, బెదిరింపు చర్యలు, అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం, అఘాయిత్యాలు పెరిగిపోయాయి అన్నారు. వీటన్నింటికీ అధికార పార్టీ నాయకులు సమాధానం చెప్పాల్సిన రోజు తొందరలోనే వస్తుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు, త్వరలో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలను ఓట్లు అభ్యర్థించే హక్కు ప్రతి రాజకీయ పార్టీలకు ఉందన్నారు. అలాగే నియోజకవర్గంలో జూలకంటి బ్రహ్మారెడ్డి కి, టీడీపీ–జనసేన–బీజేపి కూటమి కి వస్తున్న ఆదరణను చూసి అధికార పార్టీ నాయకులు సహించలేక పోతున్నారన్నారు. ఎన్ని అవాంతరాలు సృష్టించినా, ఎన్ని దాడులు చేసినా రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయాన్ని ఆపలేరన్నారు. నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి విజయాన్ని ఆపలేరన్నారు. బ్రహ్మారెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.




## అంజిరెడ్డి హాస్పిటల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం

జనసముద్రంన్యూస్, మార్చి 21,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ నందు గుండె ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ డి. వెంకట దాసు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా.లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 పైగా గుండెకు సంబంధించిన రోగులకు ఉచితంగా ఇసిజి, ఎకో టెస్టులు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు . ఈ ఉచితంగా వైద్య శిబిరం నందు కార్డియాలజిస్ట్ డాక్టర్ కోట శబరి గిరీష్ పాల్గొని రోగులకు అవసరమైన సూచనలు మరియు వైద్యం అందించారు. మాచర్ల పట్టణం నందు మొట్టమొదటిసారి వారంలో రెండు రోజులు అనగా ప్రతి రెండవ మరియు నాలుగవ బుధవారం గుండెకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరం మాచర్ల డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ నందు నిర్వహించుటకు సంతోషిస్తున్నామని ఈ అవకాశాన్ని మాచర్ల నియోజకవర్గం మరియు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా కోరుచున్నాము అని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస రెడ్డి తెలియజేశారు.

# సి-విజిల్ యాప్ పిర్యాదులపై చర్యలు తీసుకోవాలి. కలెక్టర్ నిశాంత్ కుమార్

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలి




జనసముద్రం న్యూస్. పార్వతీపురం, మార్చి 21: సి.విజల్ యాప్ నందు వచ్చే ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ రిటర్నింగు అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లపై రిటర్నింగు అధికారులతో జిల్లా కలెక్టరు గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పౌరులు కోడ్ ఉల్లంఘున సంబందించి చర్యలు గుర్తించినచో సి.విజల్ యాప్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని, నమోదు చేసిన 100 నిమిషాల్లో స్పందించి ఫిర్యాదుదారునికి తీసుకున్న చర్యలు గురించి తెలియజేయాలన్నారు. సి-విజిల్ యాప్ లో వచ్చిన పిర్యాదులపై పర్యవేక్షణ ఉంటుందని కావున వాటి పరిష్కారంలో నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. కంట్రోల్ కేంద్రాలు నిరంతరం పనిచేయాలని, రాత్రి సమయాలలో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తనిఖీ బృందాలు పిర్యాదు అందిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లుటకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. పెండింగు ఫారాలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. షెడ్యూలు విడుదల చేసిన పది రోజుల తరువాత ఫారాలపై చర్యలు తీసుకొనుటకు అవకాశం ఉండదని, కావున ఎన్నికల నిబంధనలను అనుసరించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి సిబ్బందికి శిక్షణ యిప్పించుటకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి తరలింపు, స్ట్రాంగు రూం,రవాణా, భద్రత, పంపిణీ ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాలకొండ రిటర్నింగు అధికారి మరియు సీతంపేట ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి కల్పనాకుమారి, సాలూరు రిటర్నింగు అధికారి మరియు పార్వతీపురం ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్ ఆర్.వి. సూర్యనారాయణ, రిటర్నింగు అధికారి మరియు పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, కురుపాం రిటర్నింగు అధికారి మరియు పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎ.వి.రమణ పాల్గొన్నారు.





## గుంటుపల్లి నాగేశ్వరరావు

## పార్ధివ దేహానికి నివాళులు అర్పించిన జూలకంటి

జనసముద్రంన్యూస్, మార్చి 21, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.

మాచర్ల నియోజకవర్గ టీడీపీ,జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సీనియర్ బీసీ నాయకులు,జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు పార్ధివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.





## లావు కృష్ణ దేవరాయలు ని కలిసిన కొమెర, వడ్డెర సంఘం పెద్దలు

జనసముద్రంన్యూస్, మార్చి 21, పల్నాడు జిల్లా , మాచర్ల నియోజకవర్గం , మాచర్ల.

నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు ని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, మాచర్ల నియోజకవర్గంలో ఈ నెల 31వ తేదీన జరగబోవు వడ్డెర సభ గురించి చర్చించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ బీసీ వడ్డెర సంఘం పెద్దలు కూడా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు మరియు వడ్డెర సంఘ పెద్దలు పాల్గొన్నారు.



## చింతలపూడి ఘాటి లో

## ప్రయాణించే ప్రయాణికులు జాగ్రత్త వహించాలి

జనసముద్రం న్యూస్, తే దీ 21అల్లూరి సీతారామరాజు జిల్లాడీఎంకే స్వామి జిల్లా ఇన్చార్జి ముమ్మరముగా జరుగుతున్న ఎన్ హెచ్ 516ఈ రహదారి పనులు కాబట్టీ చింతలపూడి గాటి నుండి ఎగువకు వెళ్లే వాహనాలు దిగుకు వచ్చే వాహనాలుజాగ్రత్తగా వెళ్లాలి పెద్ద పెద్ద రాళ్లు తొలగిస్తూ బ్లాస్టింగ్,, జరుగుతున్నాయి . వా ల్వలతో రాళ్లు తోలుతున్నారు. జె .సి.పి లతో పనులు మమ్మ రంగా జరుగుతున్నాయి.ప్రయాణీకులు జాగ్రత్త వహించాలి. కొన్నిచోట్ల గోతులు ఉ న్నాయి.రాత్రిపూట ప్రయాణాలు చేస్తున్న ప్రయాణికులు జాగ్రత్త వహిస్తూ వాహనాలు నడిపవలెను.రహదారి మధ్యలో నీళ్లు ఎక్కువగా జల్లటం వలన వాహనాలు జారిపోతున్నాయి. కొండలు లోయలు ఉన్నాయి.జాగ్రత్త జాగ్రత్త ప్రయాణికులారా!!వేగం కన్నా ప్రాణం ముఖ్యంపోతే తిరిగి రాదు ప్రాణం,,అందరూ క్షేమంగా భద్రంగా ఇళ్లకు చేరినట్లు మీ ప్రయాణాన్ని కొనసాగించాలి.



## ప్రపంచ కవిత దినోత్సవం

## లక్ష్మీ శ్యామ్ కు తెలుగు వెలుగు సత్కారం

జన సముద్రం న్యూస్,21మార్చి,అనంతపురం.ప్రపంచ కవిత దినోత్సవ సందర్భంగా స్థానిక బాల సాహిత్య కవయిత్రి శ్రీమతి కల్లమడి లక్ష్మి శ్యామ్ గారికి తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు టి.వి.రెడ్డి మాట్లాడుతూ లక్ష్మి శ్యామ్ గారు తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా బాలసాహిత్యం పట్ల ఎక్కువ మక్కువ కనపరుస్తూ కవిత్వము ,కథలు బాల గేయాలు రాస్తుంటారు. పిల్లలకు మరింత అర్థం కావడానికి యూట్యూబ్లో వీడియోల రూపంలో కూడా అందిస్తుంటారు. ఈ మధ్య దళిత హక్కుల పరిరక్షణ సమితి వారు సాహిత్య రత్న పురస్కారాన్ని అందించి సత్కరించారనీ తెలిపారు. నేడు వస్తున్న వర్తమాన సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరు చున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సంస్థ కార్యదర్శులు మస్తానప్ప లక్ష్మీదేవి సామాజిక కార్యకర్త చలపతి తదితరులు పాల్గొన్నారు





## రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించండి : జ్ఞానేశ్వరి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి గన్నవరం. మార్చ్. 21. అభివృద్ధి పరంగా అట్టడుకు చేరిన రాష్ట్రానికి తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చి అభివృద్ధి పథం లో నడిపించే సత్తా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు గ్రామంలో బుధవారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. టిడిపి ప్రభుత్వ హయాం లో మహిళలకు సముచిత స్తానం గౌరవం దక్కాయని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలపై దాడులు అధికమయ్యాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనునిత్యం పలు ప్రాంతాల్లో మహిళలపై దాడులు లైంగిక వేధింపులు జరుగుతున్నాయని వీటిని అరికట్టే సత్తా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కు మాత్రమే ఉందన్నారు. డ్వాక్రా పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఆర్థికంగా నిలబడేందుకు చంద్రబాబు నాయుడు చేసిన కృషిని ఈసందర్భంగా గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గంలో బిజెపి జనసేన బలపరిచిన టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుందామని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో వచ్చిన జ్ఞానేశ్వరికి గ్రామంలో మహిళలు ప్రజలు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు చాగంటి పాటి వెంకట కృష్ణ కోనేరు శివరామకృష్ణ (పెద్ద బాబు), కోనేరు వెంకట నారాయణ ఐదవ వార్డు సభ్యులు, కోనేరు సందీప్, వెల్మంకి శరత్ కుమార్, పాటపంచాల వెంకట్రావు, పొదిలి లలిత, కనుమోలు విజయ్, ముప్వా విజయ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ గోగా బాల కోటేశ్వరరావు, మాజీ జపీటీసీ గోగా ఉషారాణి, కోడలి సుబ్బారావు, నిమ్మగడ్డ దశమంతురావు, మాజీ సర్పంచ్ వారికూటి కోటేశ్వరరావు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు మండలంలో కొనసాగుతున్న టిడిపి జనసేన బిజెపి

## కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటనలు - గ్రామ గ్రామాన ఆత్మీయ స్వాగతం పలుకుతున్న ప్రజానీకం





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చ్.21. శేరిదగ్గుమిల్లి,చింతలగుంట,కట్టవాని చెరువు, తాడిచర్ల గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇంటింటికి టిడిపి కార్యక్రమాలు నిర్వహించిన రాము శేరిదగ్గుమిల్లి గ్రామ సెంటర్ వద్ద రాముకు గజమాలలతో స్వాగతం పలికిన కూటమి పార్టీల నాయకులు, ప్రజలు. భారీ ర్యాలీగా గ్రామాల్లో పర్యటించిన రాము. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరిస్తున్న రాము. వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో రాముకు స్వాగతం పలుకగా, పూలమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్న గ్రామస్తులు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతూ, ఆత్మీయ పలకరింపుల మధ్య సాగుతున్న రాము పర్యటన. భారతరత్న బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు నివాళులర్పించిన రాము. వెనిగండ్ల రాము పాయింట్స్ గుడివాడలో ఎన్నికల కోడ్ నిబంధనలను, పక్షపాతం చూపకుండా అధికారులు నిర్వహించాలని విజ్ఞప్తి. కష్టపడి పనిచేసి సంపాదించుకునే కుటుంబాలను జగన్ చిన్నాభిన్నం చేశాడు. ఉపాధి ఉంటే చేతి వృత్తుల వారి జీవనం ఆనందమయమవుతుంది. ఇంజినీరింగ్ చదువుకున్న వారంతా ఉద్యోగాలు లేక చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారు. గుడివాడలో యువత ఉపాధికి నాది భరోసా.కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ఇంటి ముందు పడుకుని అయినా సరే,పగలు రాత్రి కష్టపడిగుడివాడ ప్రజల ప్రయోజనాలను సాధించుకు వస్తాను.గుడివాడ ప్రజలను మోసం చేస్తూ,20ఏళ్లుగా ఎమ్మెల్యే పేదల రక్తాన్ని తాగుతున్నాడు .తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత గుడివాడలో ఆక్వా హబ్ ఏర్పాటు చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తాను.20ఏళ్లుగా వెనుక బడిన గుడివాడ అభివృద్ధిని రాబోవు అయిదేళ్లలో సాధిస్తాను.ప్రధానంగా నియోజకవర్గంలో రోడ్లు బాగు చేయడం, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, నీటి సమస్యలకు పరిష్కారం చూపడమే నా ప్రథమ కర్తవ్యం.రాము పర్యటనలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు , మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు గారు,జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి ,కొడాలి రామరాజు,శేరిదగ్గుమిల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు రామకృష్ణ, పార్టీ నాయకులు దుర్గా వెంకటేశ్వరరావు భాస్కరరావు , జొన్న శివకుమార్ ,ఆదిశేషు,అద్దంకి రాంబాబు, కొనకాల లక్ష్మణరావు ,బొర్రా ప్రసాద్,కొండేటి నాగరాజు, చింతలగుంట నాయకులు ఈడే మోహన్ , బెజవాడ వెంకయ్య,, ఈడే శ్రీనివాసరావు, బెజవాడ సుబ్బయ్య, యార్లగడ్డ నాని, వార దావీదు, లుక్క చంద్రశేఖర్,గుడ్లవల్లేరు మండల టీడీపీ నాయకులుఅడుసుమిల్లి చిట్టిబాబు,%ఎ%. శివప్రసాద్ ,బొప్పన్న శివప్రసాద్ ,చాపరాల రాజా,లింగం చిట్టిబాబు,సురగాని ప్రసాద్,జంగం మోహన్ రావు , గోవాడ శివ ,కాగిత నరేంద్ర ,అడుసుమిల్లి వెంకటరత్నం (బాబాయ్),గుడివాడ జోన్స్ ,పామర్తి కన్య భాస్కరరావు,మన్యం నరసింహారావు , ఆకుల శివయ్య,%వా% ప్రసాద్ ,దివ్య చౌదరి,నిమ్మగడ్డ శశికళ ,దారా సత్యనారాయణ,గడ్డం ప్రకాష్ దాస్ ,అందుగుల్ల ఏసుపాదం,మన్యం నరసింహారావు,బెజవాడ రఘు ,బుర్ర మధు ,ఈడే మోహన్ ,ఈడే కృష్ణారావు ,చిట్టి బొమ్మ నరసింహారావు ,కరీం,పెద్ది బోయిన రాజు ,చలసాని శ్రీధర్ ,పల్లెం ఠాగూర్,బెల్లంకొండ ఏడుకొండలు,గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## శింగనమల లో వైకాపా జెండా రెపరెపలాడాలి -బోయ గిరిజమ్మ

జన సముద్రం న్యూస్,21 మార్చి,శింగనమల.2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శింగనమల నియోజక వర్గ వై.యస్.ఆర్.సి.పి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ యం.వీరాంజనేయులు గారి ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వీరభద్ర కాలనీ మరియు విరుపాక్ష కాలనీ నందు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు, శ్రీ యం.వీరాంజనేయులు గారితో పాటు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రానున్న రోజుల్లో ఇలాగే కొనసాగాలంటే అది కేవలం జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రజలందరూ 2024 ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ప్రభుత్వానికి అండగా నిలిచి, శ్రీ యం.వీరాంజనేయులు గారిని ఎమ్మెల్యే గా గెలిపించి, జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలందరికీ పిలుపునిస్తూ పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సాహంగా ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో అనంతపురము వై.యస్.ఆర్.సి.పి జిల్లా అధ్యక్షులు, స్థానిక జడ్.పి.టి.సి, యం.పి.టి.సి, సర్పంచు, వివిధ కార్పోరేషన్ చైర్ పర్సన్లు, డైరెక్టర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు మరియు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తాము ప్రజలకు,మైనార్టీలకు,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం

### బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎస్.సి సెల్ అధ్యక్షులు మరియు తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జంగయ్య,డివిజన్ ఎస్.సి సెల్ అధ్యక్షులు కొత్తదొడ్డి జాన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గుండ్ల శ్రీనివాస్,శోభ,సరస్వతీ



శేరిలింగంపల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ మార్చ్ 21 జనసముద్రం న్యూస్చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురిస్తామని,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,మీతో నడుస్తాం అని అన్నారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు,ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు,అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు.రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని పేర్కొన్నారు,కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ గా నల్ల సంజీవ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్,నాయకులు పట్వారీ శశిధర్,సంగమేష ్,రవి ,వెంకట్ కృష్ణ,వల్లి రమణ,లోకేష్,మాజర్, పాండు ,శ్రీను, సాయి, శివ, మహిళలు సునీత, పద్మ, ఆశ, అనూష,లావణ్య,లలిత,చంద్రకుమారి, రేణుక,అఖిల,విజయ పాల్గొన్నారు.



## బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసినా నల్లగొండ జిల్లా కోశాధికారి నాగేంద్రబాబు

జన సముద్రం న్యూస్ నల్లగొండ మార్చి 21 సోమవారం రాత్రి ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్ గారి సమక్షంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ జాయిన్ అయిన సందర్భంగా అతనికి మద్దతుగా బిఎస్పీ నల్లగొండ జిల్లా కోశాధికారిగా గందు నాగేంద్రబాబు బిఎస్పీ పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ప్రవీణ్ కుమార్ సార్ ఎక్కడ ఉన్నా రాజ్యాధికారం దక్కించుకొని మహనీయుల సాక్షిగా నిరంతరం బహుజనుల కోసం పోరాడటంలో ముందుంటారు. ప్రవీణ్ కుమార్ సార్ పార్టీ కోసం పనిచేస్తున్న సమయంలో కలిసి నడవని వారు ఇప్పుడు పార్టీ మారగానే విమర్శించటం విడ్డూరంగా ఉంది.రాజకీయాల్లో ఒడిదుడుకులు, ఎత్తుగడలు సహజం కావున అభిమానులు,కార్యకర్తలు తొందరపడకుండా భవిష్యత్తులో జరిగే అభివృద్ధికి సహకరించాలని ఓ ప్రకటనలో నాగేంద్రబాబు అన్నాడు.





## యాక్సిస్ బ్యాంకు నూతన శాఖను ప్రారంభించిన మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్

శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ మార్చ్ 21 జనసముద్రం న్యూస్ శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ శిల్ప వ్యాలీ రోడ్ లో ఏర్పాటు చేసిన యాక్సిస్ బ్యాంకు నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 690 శాఖలు పైగా కలిగి ఉన్న యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం వారు గచ్చిబౌలి క్లస్టర్ లో 19 వ శాఖను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అందరూ బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెడ్ శివ ప్రసాద్ , బ్రాంచ్ మేనేజర్ మాధవి , శ్రీనివాస్ ,స్థానిక కాలనీ వాసులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



## ఊపందుకున్న కామేపల్లి ప్రభుత్వ కళాశాల అడ్మిషన్ల ప్రచారం

కామేపల్లి జనసముద్రం మార్చి 21:పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగుతుండగా ఆ పరీక్షా కేంద్రాల వద్ద ఒక పది నిమిషాల పాటు ప్రతిరోజూ తమ కళాశాలలో ప్రవేశాల గురించిన ప్రచారాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల కామేపల్లి అధ్యాపకులు నిర్వహిస్తుండటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది. ఒక వంక ఇంటర్ పరీక్ష పేపర్ల మూల్యాంకనం జరుగుతూనే ఉన్నది అయినప్పటికీ తమ సబ్జెక్టులలో ఇంకా మూల్యాంకనం ప్రారంభం కానందున కళాశాలలో ప్రవేశాల పెంపుదల కోసం అందరు అధ్యాపకులు ఆఫీసు సిబ్బంది సహకారంతో ఆ సమయాన్ని కాంపెయినింగ్ కొరకు వినియోగించడం ముదావహం అని మండలంలో పలువురు అభిప్రాయపడుతున్నారు. కళాశాల బోధన సిబ్బంది మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను, ప్రైవేటు ఉన్నత పాఠశాలలను ఇంతకు ముందే సందర్శించి విద్యార్థులకు తమ కళాశాల పట్ల సంగ్రహ వివరణ ఇచ్చి ఉన్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసి, సిఈసి, హెచ్ఇసి అన్ని గ్రూపులు తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నాయని సిబ్బంది తెలుపుతున్నారు. అదేవిధంగా గత సంవత్సరం లకావత్ తరుణ్ అనే ఎంపీసీ విద్యార్థి జాతీయస్థాయిలో విశేషంగా రాణించి ఎన్.ఐ.టి. జలంధర్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చేస్తూ ఉండటం మరియు రాయల వినయ్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, హైదరాబాదులో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ కోర్సులో ఇంజనీరింగ్ చేస్తూ ఉండటం మరియు ఆర్ట్స్ విద్యార్థులు సైతం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో, తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ మరియు నిజాం కళాశాలలో ఇంటిగ్రేటెడ్ పి జి కోర్స్ లలో జాయిన్ అవ్వడం కళాశాల పనితీరుకు గీటురాయిగా అందరూ చెప్పుకుంటున్నారు.

## తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కు 100 కోట్ల రూపాయలు కేటాయించండి. ముఖ్యమంత్రికి బ్రాహ్మణ సంఘం విజ్ఞప్తి



జన సముద్రం మార్చి 21 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు 100 కోట్ల రూపాయలు కేటాయించాలని గాయత్రి బ్రాహ్మణ సే వా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల .రవికుమార్ శర్మ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం మంజూరు చేసే ఆ నిధులు రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో బ్రాహ్మణులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.గతంలో నిధుల మంజూరీలో మధ్య దళారీలు జోక్యం చేసుకుంటూ పథకాలు అర్హులకు అందకుండా చేశారని తెలిపారు. బ్రాహ్మణ సామూహిక ఉచిత ఉపనయనాలకు నిధులు అందకుండా మధ్య దళారీలు జోక్యం చేసుకొని తమకు అధిక పర్సంటేజ్ వచ్చే పథకాలను అమలు చేయించారని ఈ విధానాలు కొనసాగకుండా ప్రభుత్వం అడ్డుకోవాలని బ్రాహ్మణ సంఘం వారు కోరారు.బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కమిటీ మెంబర్స్ ను రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల పంపిణీలో, దేవాలయాల ధర్మకర్తల నియామ కాలలో బ్రాహ్మణులకు తగు ప్రాధాన్యం కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది.



## జెరిపెటి జైపాల్ కు శుభాకాంక్షలు తెలియజేసిన సంగం నాయకులు

శేరిలింగంపల్లి మార్చ్ 21 జనసముద్రం న్యూస్ నూతనంగా తెలంగాణ రాష్ట్ర ఎం బీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎన్నికైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెరిపెటి జైపాల్ ను మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సత్కరించి, హృదయపూర్వంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, వడ్డెర సంఘం రాజమండ్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేరంగుల కృష్ణ, మహేశ్వరం నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు మంజుల నగేష్, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గండికోట యాదయ్య, బాలాపూర్ మండల ఉపాధ్యక్షులు వరికుప్పల యాదయ్యలు తదితరులు పాల్గొన్నారు.


## పశు వైద్య విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం శిబిరాలు

ఎల్కతుర్తి మార్చి 20 జన సముద్రం (న్యూస్,) ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం), ఏడు రోజుల ప్రత్యేక పశు వైద్య శిబిరం ఆధ్వర్యంలో జిలుగుల జగన్నాథ పూర్ గ్రామంలో పశు వైద్య శిబిరాలు పశు సంవర్ధక శాఖ హన్మకొండ వారి సహకారంతో నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 400 పశువులకు గర్భకోశ, గాలికుంటు, చూడి, సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు ఈ, కార్యక్రమంలో సహాయ సంచాలకులు, శ్రీనివాస్ ,వికాస తరంగిణి సభ్యులు ,సుభాష్ రెడ్డి, పశు వైద్య కళాశాల అధ్యాపక బృందం సభ్యులు ఉషారాణి, సురేష్, విజయలక్ష్మి, ఆనంద్, అమృత, సంపత్, వంశీకృష్ణ, శ్రీను, రమ్య ,విజయ, భాస్కర్, రాజశ్రీ, అనూష ,ప్రీతి ,రమేష్, తేజ, పశువైద్యా దికారులు దీపిక ,రాజేష్ ,సిబ్బంది వనజ రాణి ,వేణుగోపాల్, కనకయ్య, 39 మంది యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మారుతున్న రాజకీయ పంథా మొత్తం సోషల్ మీడియాదే బాధ్యత

## నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



జన సముద్రం న్యూస్ నాంపల్లి మార్చి 21 నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతనంగా ఎన్నికైన సందర్భంగా రవీందర్ రెడ్డిని తమ నివాసంలో శాలువాతో సన్మానం చేసినా నాంపల్లి మండల సోషల్ మీడియా కో ఆర్డినరు కుమార్, గట్ల మల్లేపల్లి సోషల్ మీడియా సభ్యులు తిరుమల్ దేవత్ పల్లి సోషల్ మీడియా సభ్యులు, నల్లగొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు ముదిగొండ సైదయ్య తదితరులు పాల్గొన్నారు.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియకు సర్వం సిద్ధమవుతోంది. అన్ని రాజకీయపార్టీలు ప్రజలను తమవైపు ఆకర్షించేందుకు పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ప్రచారసభలతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రచారాలతో హెూరెత్తిస్తున్నాయి.ఇందుకోసం ప్రత్యేకంగా జిల్లా, నియోజకవర్గాల వారీగా బృందాలను ఏర్పాటు చేసుకుని ప్రచారంలో ముందుకు సాగుతున్నాయి. టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో మరిన్ని మార్పులు చోటుచేసుకోబోతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఓటర్లను నేరుగా కలవకుండా.. ఏఐ సాంకేతికతతో సంభాషించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయంటున్నారు. మరోవైపు ఎన్నికల సంఘం కూడా సోషల్ మీడియా ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించింది. నకిలీ సమాచారం వ్యాప్తి చెందకుండా జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి వాటిపై నిఘా పెట్టిందని రవీందర్ రెడ్డి అన్నాడు.నేరుగా ఓటర్ల దగ్గరకు వెళ్లేందుకు కొన్నిసార్లు ప్రతి ప్రచారకర్తకు వీలుకాకపోవచ్చు. కానీ ప్రస్తుతం అందరూ స్మార్ట్ఫోన్ వాడుతున్నారు. అందులో సోషల్ మీడియా యాప్స్ వినియోగిస్తున్నారు. దాంతో పార్టీలు ప్రచార పంథాను మార్చుకుంటున్నాయి. రాజకీయ పార్టీలు వీటినే ప్రచారసాధనాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ఇందులో సోషల్ మీడియా వాళ్ళదే కీలక పాత్ర. అని అన్నాడు. ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం.. 2019 పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కోసం భాజపా రూ.325 కోట్లు ఖర్చు చేయగా, కాంగ్రెస్ రూ.356 కోట్లు ఖర్చు చేసింది. కొవిడ్-19 పరిస్థితుల తర్వాత సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల సంఖ్య పెరిగింది. వాళ్లకు ఇచ్చే ప్రత్యేక ఇంటర్వ్యూలను పార్టీ అనుకూల ప్రచారానికి మాధ్యమాలుగా ఉపయోగిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రచారం లేకుండా గెలిచే పరిస్థితి లేదని పార్టీలు గట్టిగా రాజకీయ పార్టీలు నమ్ముతున్నట్లు అన్నాడు.ప్రతి ఒక్క విల్లేజ్ లో సోషల్ మీడియా కార్యకర్త తమ బాధ్యతలను స్వీకరించారని.రాబోయే రోజుల్లో యువత రాజకీయాల్లోకి రావాలని రవీందర్ రెడ్డి ఓ ప్రకటనాలో అన్నాడు.

# చేతిలో పెట్టు ఎంతైనా కట్టు కన్నెత్తి చూస్తే ఒట్టు

## ప్రేమ్ నగర్ ఏ బ్లాక్ లో ఆగని అక్రమ నిర్మాణాలు సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు




శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ మార్చ్ 21 జనసముద్రం న్యూస్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సర్కిల్ 20 లో కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బి బ్లాక్ సర్వే నంబర్ 80 లో ఎలాంటి అనుమతులు లేనిచోట 100 నుండి150 గజాలలో ఏకంగా సెల్లార్ తీసి దానిపై జి ప్లస్ 5 నుండి7 అంతస్తులు కట్టేస్తున్నారు కనీసం పార్కింగ్ కి కూడా లేకుండా ఆగని అక్రమ నిర్మాణాలు కన్నెత్తి చూడని అధికారులు రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణాల బిల్డర్లు వార్తలు రాసిన స్పందించని కమిషనర్ "ఉన్నట్టా లేనట్ఒకవైపు అక్రమ నిర్మాలను సహించేది లేదంటూనే ఇంకోవైపు ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలానే కొనసాగితే పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు వెలుస్తూనే ఉంటాయి ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు మేల్కొని జిహెచ్ఎంసి ఆదాయానికి గండి పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఇచ్చిపుచ్చుకోవడంలో సాటి లేరు మాకు ఎవరుజిహెచ్ఎంసి పరిధిలో అక్రమ కట్టడాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్న శేరిలింగంపల్లి. తూతూ మంత్రంగా అక్రమ కట్టడాలను కూలుస్తున్న ఆకాశన్నంటే అపార్ట్మెంట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తూనే ఉన్నాయి కనీస అనుమతులు లేకుండా మేఘాలకు తాకే కోటలను నిర్మిస్తున్నారు. అడ్డుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డర్లు ఇచ్చే తీర్థం పుచ్చుకొని చోద్యం చూస్తున్నారు. స్థానిక నేతల అండదండలతో ఇష్టం వచ్చినట్లు రెచ్చిపోతున్నారు.ఫిర్యాదులకు స్పందించని టౌన్ ప్లానింగ్ అధికారులుశేరిలింగంపల్లి లో అక్రమ నిర్మాణాలు ఇష్ట రాజ్యంగా జరుగుతున్నాయి నిర్మాణాల నిమిత్తం బల్దియా నుంచి తీసుకున్న అనుమతులను ఉల్లంఘించి నిర్మాణాలు జరుగుతుండగా మరికొన్ని ప్రాంతాలలో అసలు అనుమతులు తీసుకోకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే అడ్డుకోవలసిన బల్దియ అధికారులకు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్న వాటిని అడ్డుకోలేకపోతున్నారు అక్రమ నిర్మాణాలను ఒక రకంగా బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహించడంతో నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు సర్కిల్ ఆఫీసు మొదలుకొని ప్రధాన కార్యాలయం వరకు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వెల్లడించారు.




## మానవాళి మనుగడకు మొక్కే ఆధారం - ఎఫ్ ఆర్ ఓ తేజస్విని

పినపాక, మార్చ్ 21,జనసముద్రం న్యూస్. అటవీ సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించుటకై ప్రపంచ అటవీ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆరోగ్యవంతమైన ప్రజల కోసం అడవులు ఎంతగానో ఉపయోగపడతాయని పినపాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని అవగాహన కల్పించారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా అడవి శాఖ కార్యాలయం నుండి ఈ బయ్యారం వరకు సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను వారసత్వంగా అందించాల్సిన ఆవశ్యకత మనపైన ఉన్నదని తగ్గిపోతున్న అడవులను కాపాడే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2012లో నవంబర్ 28న చేసిన తీర్మానం ప్రకారం 2013 మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. దీని ప్రకారం అటవీ సంరక్షణ, మొక్కలు నాటడం, అటవీ విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సకాలంలో వర్షాలు పడాలన్న వాతావరణంలో కాలుష్యం ఏర్పడకుండా ,వాతావరణ సమతుల్యత కాపాడుకోవాలంటే అడవులే కీలకం అని పిలుపునిచ్చారు. అడవులతోనే మానవుల మనుగడ ఆని అందరికి తెలిసినా అడవుల రక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పర్యావరణ సమస్యలు ఉత్పనం అవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు విధిగా ఇంటి ముందు సైతం రెండు మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అరుణ, అటవి శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ముత్తయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ ,ఆర్థిక సాయం అందజేత

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్

తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 21 జన సముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం లో మంగళ పెల్లి ముత్తయ్య గుండెపోటుతో మరణించగా గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మధుర సామెల్ వారి చిత్రపటానికి పూలమాలవేసి, కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలు వారి కుటుంబాలను పరమాశించారు. ఈ కార్యక్రమంలో.... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ పెండం రామ్మూర్తి అజయ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు యాదవ్, శ్రీశైలం యాదవ్, డిప్ల నాయక్, ఆకారపు ముత్తిలింగం, మల్లెపాక సాయిబాబా ,కత్తుల నరేష్ ,రంజిత్ ,పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘన సన్మానం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గురువారం రోజున ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్తున్న సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకుల కోరిక మేరకు కాసేపు ఆగడం జరిగింది ఈ సందర్భముగా చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ పెరుమండ్ల గంగయ్య నాయకులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడారి శంకర్ బొడిగే శ్రీనివాస్ గౌడ్ కల్లపల్లి కనకయ్య గుర్రం హనుమంత రెడ్డి దూస కైలాసం బొడిగె తిరుపతి గౌడ్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ కళ్యాణపు శ్రీనివాస్ చిల్లా శంకర్ మొదలగువారు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ సామాజిక తనిఖీ లో 4,45,517 భారీ రికవరీ

### గ్రామపంచాయతీ పనుల్లో రికార్డులు లేవు

### కొలతలు లేవు, పనులు అసంపూర్తినే

### కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి పనులన్నీ... గోల్మాల్ లెక్కలే

### రికవరీ పై చర్యలు తీసుకుంటామన్న జిల్లా అధికారులు

తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 21 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలో పదం మూడవ విడత జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో భాగంగా పూర్తిస్థాయిలో రికార్డులు, సంతకాలు, చేయని పనులకు కూడా డబ్బులు కట్టించినట్లు జరిగినట్లు అట్టి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని డి ఆర్ డి ఎ పి డి మధుసూదన్ రాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. మొత్తం 24 గ్రామపంచాయతీలో కొత్తగూడెం 7450 గానుగ బండ 6000 మానాపురం 6400 రావులపల్లి ఎక్స్ రోడ్ 11000 సింగారం తండా 5700 గొట్టిపర్తి 4000 కాశీ తండాలో 9300 రామన్నగూడెం లో 8870 ఏనకుంట తండా 12వేల 175 గుడి తండ 1000 సూర్య తండలో 7000 బాపన్ భాయ్ తండా 4691 బండారామారం 11194 మంచి ఆ తండా78297 సంగం 29182 అన్నారం 8031 వెంపటి 2000 తూర్పు గూడెం 4000 వెలుగు పల్లి 20,356 కేశవపురం 39061 రావులపల్లి 24000 దేవుని గుట్ట తండా 12253 తుంగతుర్తి మండల కేంద్రంలో అత్యధికంగా132903 మొత్తం మండలంలో రికవరీ4,45,517 రూపాయలు నమోదు చేసినట్లు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ , టెక్నికల్ అసిస్టెంట్ పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో... జిల్లా అధికారి శైలజ ఎంపీడీవోలు శేషు శర్మ, భీమ్ సింగ్ నాయక్, ఏపీఓ వెంకన్న, ఆనంద్, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## పోషణ పక్వాడ కార్యక్రమం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 21: శంకరపట్నం మండలం చింతలపల్లీ గ్రామం లో పోషణ పక్వాడ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత, తల్లులకు పోషకాహారం గురించి, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి, అవగాహన కల్పించారు .అనంతరం పిల్లలకు అన్నప్రాశన,అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ కే సరిత, ఆశ, మమత, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన జెడ్పిటిసి గోలి ప్రణీత పింగాల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మెన్,బీబీనగర్ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు,బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ దంపతులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. వారితోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,మాజీ ఎంపిటిసి మన్నె బాలరాజ్,నారగోని మహేష్,మంగ అశోక్,పిట్టల శ్రీనివాస్,సత్యనారాయణ,ఆంజనేయ శర్మ,వీరేష్,ముత్యాలు,పింగల్ అన్న సేవాదళ్ సభ్యులు ఎండి. మోయిన్,కాసుల రఘునందన్ గౌడ్,ఎలుగుల నరేందర్,తుమ్మల నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్టోళ్ల శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మెన్ గడ్డం బాలకృష్ణ,గూడూరు నిఖిల్ రెడ్డి,బెండే ప్రవీణ్,బద్దం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలి

దామరచర్ల మండలం.మార్చి 21.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు,సిపిఎం మండల కార్యదర్శి వినోద్ నాయక్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన రాష్ట్రంలో రజాకార్ సినిమా విడుదల అయింది.ఈ సినిమాలో వీర తెలంగాణ విప్లవ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన వాస్తవికతను పూర్తిగా వక్రీకరించి ప్రస్తుత సమాజానికి తప్పుడు సమాచారాన్ని అవాస్తవాలను జోడించి పోరాట యోధులను మరియు అన్ని కులాల అమరులను కించపరిచే విధంగా మరియు మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించిన ఈ సినిమాను తక్షణమే నిలిపివేయాలని సెన్సార్ బోర్డు ఈ సినిమాను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు,గత 70 సంవత్సరాల క్రితం హైదరాబాద్ నిజాం రాజ్యంలో రజాకార్లు జమీందారుల దేశముక్లు దౌర్జన్యాలకు వేట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు నాయకత్వంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వీర తెలంగాణ విప్లవ సాయువిత రైతాంగ పోరాటాన్ని చేశారు,ఈ పోరాటం విజయవంతంగా పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచడం జరిగింది,3 వేల గ్రామాలకు గ్రామ రాజ్యంగా ఏర్పాటు చేసి స్త్రీ పురుషులకు సమాన హక్కులు కనీస వేతనాలు కుల వివక్షతను సాధించారు.ఇట్టి మహెూత్తరమైన పోరాటంలో కుల మతాలకు హిందూ ముస్లిం అని తేడా లేకుండా దొరల గడిల మీద యుద్ధం ప్రకటించారు,ఈ పోరాటంలో సుమారు 5000 మంది ప్రాణ త్యాగం చేశారు.ఇంతటి వాస్తవాలను మరుగున వేసి భూ పోరాటంలో చాకలి ఐలమ్మ ను మాత్రమే ఒక ఘటన చూపించి మొత్తం ప్రపంచ ప్రఖ్యాతి గా ఇచ్చిన పోరాట స్వభావాన్ని పూర్తిగా వక్రీకరించారు.ఈ సినిమా బిజెపి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందే విధంగా సినిమా తీశారు హిందూ ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించి ప్రస్తుత తరాలకు తప్పుడు సంకేతం ఇచ్చి ఈ చిత్రం నిర్మించిన దర్శకత్వం నిర్మాతలు బిజెపి ఆర్ఎస్ఎస్ వారికి కొమ్ముకాస్తున్నారు.ఈ రాష్ట్రంలో ఇప్పుడున్న యువతకు తప్పుడు సాంకేతకలిస్తూ ఈ సినిమాను తక్షణమే రద్దుచేసి నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు,ఇట్టి కార్యక్రమంలో పాపా నాయక్,దయానంద్,ఎర్ర నాయక్,కోటిరెడ్డి,సుభాని,గోపి తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకంతా -బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 21చట్టసభల్లో అరవై శాతం పైగా ఉన్న బీసీలకు సముచిత స్థానం కల్పించాలని, మేమెంతో మాక0త వాటా దక్కాల్సిందేనని, ఆ క్రమంలో ప్రతి బీసీ బిడ్డ నడుం బిగించాల్సి న సమయం ఆసన్నమైందని బిసి దళపతి, గత రెండు సంవత్సరాలుగా జన గణనలో కుల గణన చేపట్టాలని భారత దేశ వ్యాప్త ప్రధానమంత్రి కి కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని మొదలుపెట్టి ఇప్పటివరకు తొమ్మిది రాష్ట్రాలను తిరిగి సుమారు 20 లక్షల ఉత్తరాలను చేరవేసిన బీసీ ఉద్యమకారుడు, బి.సి.దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు రాత్రి జనగామ జిల్లా ఖిలాషాపూర్ లో బి.సి మాహా పాదయాత్ర విరామ సభలో డా:అశోక్ పాల్గొని మాట్లాడారు.మార్చి ఒకటవ తేదీన మహబూబ్నగర్ జిల్లా మిరుగొన్ పల్లి గ్రామం వీరుడు పండుగ సాయన్న విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన చట్టసభల్లో బి.సి వాటా కోసం తెలంగాణలో 400 కిలోమీటర్ల యాత్రనుబి.సి మహా వీరులను స్మరిస్తూ కొనసాగిన యాత్ర సకల సామాజిక రంగాల్లో మేమంతమందిమో మాకంత వాటా సాధనలో బాగంగా చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో ప్రారంభమైన బి.సి మహా పాదయాత్ర బుధవారం రాత్రికి ఖిలాశా పూర్ చేరుకుని విరామ సభ నిర్వహించారు. హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, తెలంగాణ బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్,ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ ల సారథ్యంలో ఇరవై రోజుల క్రితం ప్రారంభమై కొనసాగుతున్న ఈ యాత్ర బుధవారం రాత్రి జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ లో ముగింపు సందర్భంగా ఏ ర్పాటు చేసిన విరామ సదస్సులో డా: అశోక్ కులగణ న సాధన సమితి పక్షాన పాల్గొని మాట్లాడుతూ తరతరాలుగా సమాజ హితం కోసం ఎన్నో సేవలు చేస్తున్న బి.సి లు దేశంలో జరిగిన అన్ని పోరాటాల్లో అసువులు బాసి త్యాగాలు చేశారని అలాంటి బి.సి లకు నేడు అధికారం లేక, ఆత్మగౌరవం లేక, బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని అన్నారు. జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉన్నప్పుడే అది నిజమైన గణతంత్రం అవుతుందని అన్నారు. అలాంటి నిజమైన ప్రజాస్వామ్య గణతంత్ర దేశ నిర్మాణం కోసం చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం మహబూబ్ నగర్ జిల్లా వీరుడు, పండుగ సాయన్న గ్రామం మిరుగోన్ పల్లి నుండి మార్చి ఒకటవ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర వీరులు సిరిపురం యాదయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క, ఉ.సా, శ్రీకాంతాచారి, మారోజు వీరన్న, బి. నరసింహారెడ్డి, రానూ నాయక్, షేక్ బంధగి, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మల ఉద్యమ ప్రాంతాలను సందర్శిస్తూ ఖిలాషా పూర్ చేరుకున్నది. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఈ మహా పాదయాత్రను మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న కోట ఖిలాషాపూర్ లో బుధవారం విరామ సభ ఏర్పాటు చేసినట్లు తాత్కాలిక విరమణ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత బి.సి మహా పాదయాత్ర ఖిలాషాపూర్ నుండి తిరిగి ప్రారంభమై ఢిల్లీ లాల్ ఖిలా వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణ, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరగాని బిక్షపతి గౌడ్, నాయకులు ఎర్ర శ్రీహరి గౌడ్, బొల్లం లింగమూర్తి, సింగారపు అరుణ, గడిపిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీనివాస్, చెన్న శ్రావణ్ కుమార్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, సుజాత, సూరారపు రమాదేవి, విశ్వపతి, బత్తుల రాంనర్సయ్య, పర్వత సతీష్, కుంట విజయ్ కుమార్, దుబ్బకోటి ఆంజనేయులు, పంతుల మల్లయ్య, కలాల్ నర్మిహులు, వీరమని, మహేష్, దిడ్డి విష్ణుమూర్తి, కాల్వ మధుబాబు, తాడిచర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఉద్యోగులనూతన కార్యవర్గంఎన్నిక

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి 21.

దేవరకొండ పట్టణంలో గురువారం జరిగిన విద్యుత్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీపతి సంజీవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వడ్లకొండ యాదయ్య, కార్యదర్శిగా తూం జైపాల్ రెడ్డి, అదనపు కార్యదర్శిగా సిహెచ్ శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీగా వి కృష్ణ, ట్రెజరరీగా జి వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులందరూ నూతన కార్యవర్గాన్ని శాలువలతో ఘనంగా సన్మానించారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ వెంకన్న మాట్లాడుతూ కార్మికులే నాయకులుగా ఎన్నుకోబడుతున్న ఏకైక యూనియన్ 1104 యూనియన్ మాత్రమే అని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నియమ నిబంధనలు కలిగి, నిరంతరం కార్మిక సమస్య కొరకు పోరాడే ఏకైక యూనియన్ అని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలలో తాము ఎల్లపుడు ముందు ఉంటామని , కార్మికుల సమస్యలే తమ సమస్యగా భావించి పరిష్కరించే విధంగా చొరవ చూపుతామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప అవకాశాన్ని ఇచ్చిన జిల్లా యూనియన్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్మికుల సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ వెంకన్న, జిల్లా కార్యదర్శి ఎన్ వెంకటయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కే మణిపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు డి గోపాల్, జిల్లా సలహాదారులు ఎం రామిరెడ్డి, దేవరకొండ డివిజన్లో ఉన్న అన్ని సబ్ డివిజన్ల కార్మికులు,ఉద్యోగులు సభ్యులందరూ పాల్గొన్నారు.



## బైకు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పోలీస్ స్టేషన్ లో డిసిపి రాజేష్ చంద్ర ప్రెస్ మీట్ నిర్వహించి బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి గురించి వివరాలను వెల్లడించారు.బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన భానుచందర్ ఖాళీగా ఉంటూ జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నాడు.జల్సాలకు అలవాటు బైకు దొంగతనాలకు పాల్పడుతున్న భానుచందర్ ని అరెస్టు చేసినట్లు డిసిపి తెలిపారు. అతని నుండి 26 బైకులు,ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుడిని రిమాండ్ కు తరలించామన్నారు.

## మేధావి అకాడెమీలో మొదటి వార్షికోత్సవ వేడుకలు

చొప్పదండి మార్చి 21(జనసముద్రం న్యూస్): చొప్పదండి పట్టణంలోని మార్కెట్ రోడ్ యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఉన్నటువంటి గల మేధావి అకాడెమీ ప్రారంభించి నేటికీ సంవత్సరం పూర్తైన సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ యాజమాన్యం శశి కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విలువైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎంతో మంది విద్యార్థుల చదువును మెరుగు పరిచామనీ అలాగే ఈ వేసవిలో సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందనీ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని. ఇందులో ప్రత్యేకంగా చదవడం రాయడం రాని పిల్లలకి కచ్చితంగా చదవడం రాయడం నేర్పబడునని అలాగే ప్రతి సబ్జెక్ట్ బేసిక్స్ హ్యాండ్ రైటింగ్ స్పోకెన్ ఇంగ్లిష్ డాన్స్ తరగతులు నిర్వహించి ప్రతీ ఒక్కరి పై ప్రత్యేక శ్రద్ద తీసుకునీ తీర్చి దిద్దుతామని అకాడమి నిర్వాహకులు తెలిపారు.



## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా కు కేంద్ర బలగాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 21, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండిసి -విజిల్ యాప్ ద్వారా కంప్లైంట్ చేయచ్చు మరియు అప్ ను సద్వినియోగం చేసుకోండి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ జిల్లాలో జరుగబోయే ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.మహబూబాబాద్ టౌన్ ఎమ్మార్వో సెంటర్ నుండి అండర్ బ్రిడ్జి మీదుగా మదర్ తెరెస స్టేట్యూ, బస్సు స్టేషన్, జింకల సెంటర్, అయ్యప్ప టెంపుల్, మీదిగా తిరిగి ఎమ్మార్వో సెంటర్ వరకు పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది.ఈ రోజు కేంద్ర బలగాల అధికారులతో జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ జోగుల చెన్నైయ్య, ట్రైనీ ఐపీఎస్ పండరి చేతన్, డిఎస్పీలు, సీఐ లు, ఎస్. ఐ లు,తో కలసి కవాతు లో పాల్గొన్నారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లా కు కేంద్ర బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాల వస్తాయని అన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు . జిల్లా లొ మొత్తం 1783 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో కొన్నింటిని సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించడం జరిగింది అన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఒకరికి ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కవాతు అనంతరం పారామిలిటరీ సిబ్బంది మరియు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడుతూ...ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లెన్స్ ప్రకారం విధులు ,పారామిలిటరి దళాల అధికారులకు ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు.




## క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 21 జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి జిల్లాలోని (461) గ్రామపంచాయతీ, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూర్, మున్సిపల్ ఏరియాలలో ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా (461) గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో క్షేత్రస్థాయిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైతే నీటి కొరత ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటి సరఫరా అందించాలనీ సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావులు,హ్యాండ్ పంపులు మరమ్మతులు చేపట్టాలని, నీటి వనలరులపై నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ట్రైబల్, వెనుకబడిన తరగతులు , తదితర వసతి గృహాల్లో నిరంతరం త్రాగునీరు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ (గ్రిడ్) ఈఈ సురేందర్, డిపివో హరి ప్రసాద్, మిషన్ భగీరథ (ఇంట్రా) కృష్ణారెడ్డి, డోర్నకల్, తొర్రూర్, మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ కమిషనర్లు నరేష్ రెడ్డి, శాంత కుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్, బిసి, ఎస్సి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నరసింహ స్వామి ,బాలరాజు, ఎర్రయ్య, పాల్గొన్నారు.




## శాలిగౌరారం మండల ఎస్ఐ వాస ప్రవీణ్ కుమార్ గారిని సన్మానించినా -బోడ సునీల్ మాదిగ ఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:21నల్లగొండ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లో ప్రజల రక్షణ కోసం పని చేసి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపిన ప్రభుత్వ అధికారి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజల సేవకుడు,బహుజన వాది,దళిత ముద్దుబిడ్డ, నల్లగొండ జిల్లా కేంద్రంలో క్రైమ్ బ్రంచ్ పోలీస్ స్టేషన్ లో సేవలందించి ఇటీవలే జరిగిన బదిలీపై శాలిగౌరారం మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్.ఐ వాస ప్రవీణ్ కుమార్ గారిని ఈరోజు తన చాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసాను...ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వంగమర్తి గ్రామ అధ్యక్షులు ఆయిలపాక అనిల్ మాదిగ,బోడ అరుణ్ మాదిగ,పోలేపాక దాస్ మాదిగ,కారుపాటి అంబేద్కర్, గుండె అరుణ్,సాయి,సౌలు,మాదిగలు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నేటి నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

మునగాల జనసముద్రం ఏదో ఒకటి మార్చి 21నేటి నుంచి ఈనెల 28వ తేది వరకు మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్లమెంటును నిర్వహిస్తున్నట్లు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ను లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం చైర్మన్ సారిక చిన్న రామయ్య ప్రారంభిస్తున్నట్లు.క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి పదివేల రూపాయలు దాత శ్రీ లక్ష్మీనరసింహ ఇంజనీరింగ్ వర్క్స్ ప్రోపరేటర్ వై మహేష్, రెండవ బహుమతి నూకల మధుసూదన్ రెడ్డి 7000 రూపాయలు , మూడవ బహుమతి సోమపొంగు ఉపేంద్ర బాబు ఎస్సై నాలుగు వేల రూపాయలు పంజాగుట్ట హైదరాబాద్, నాలుగో బహుమతి 3000 రూపాయలు అడిదెల భూపాల్ రెడ్డి, బెస్ట్ బ్యాట్స్మెన్ బౌలర్ షీల్డ్ దాత మేకల రామారావు, ఈ క్రీడా పోటీలకు సంప్రదించాల్సిన నెంబర్లు 9542567959,9959909927,9948295126 నెంబర్లను సంప్రదించాలని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు తెలియజేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అండగా ఉంటుంది

### తెలంగాణ రాష్ట్ర మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ గారు

శేరిలింగంపల్లి నియోజకవర్గ మార్చ్ 21 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృదే ధ్యేయంగా ముందుకుసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులాలకు అన్ని మతాలకు సామాన్యాయం చేస్తున్నారని ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీతో అభ్యర్థిని గెలిపించి చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని అన్నారు.బీసీల డెవలప్మెంట్ కోసం అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్,కనకమామిడి నరందేర్ గౌడ్,జాయింట్ సెక్రటరీ ఎం.తిరుపతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు పి.దినేష్ రాజ్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక నాగమణి యాదగిరి,పాండు, వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలతాడు దొంగను అరెస్టు చేసిన పోలీసులు



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామ శివార్లలో మహిళా మెడలోంచి పుస్తెలతాడు దొంగలించిన మధు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు.అతని నుంచి నాలుగు తులాల బంగారం పుస్తెలతాడు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా బీబీనగర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సమావేశంలో ఏసిపి రవి కిరణ్ రెడ్డి,సిఐ ప్రభాకర్ రెడ్డి,ఎస్సైలు పాల్గొన్నారు.



## పోషణ పక్షం చిరుదాన్యాల ప్రాముఖ్యత పై అవగాహన సదస్సు సూపర్వైజర్ ఎలుగాపురి అంజమ్మ

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి: 21 చింతపల్లి మండలం,తీదేడు గ్రామంలో ఉన్న అంగనివాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చిరు ధాన్యాల ప్రాముఖ్యత ,వాటి ప్రాధాన్యత కిశోర్ బాలికలు రక్తహీనత బారినపడకుండా గర్భిణీ స్త్రీలకు రక్తహీనత తగ్గించడానికి తీసుకోవలసిన ఆహారం తగు జాగ్రత్తలపై ఈరోజు అంగన్ వాడి సూపర్వైజర్, అంగన్ వాడి టీచర్లు, అవగాహన కల్పించడం జరిగింది.ఈసందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ ఎలుగాపురి అంజమ్మ మాట్లాడుతూ కిశోర్ బాలికలు రక్తహీనత బారిన పడకుండా వారానికి ఒక సారి ఐరన్ మాత్రలు వేసుకోవలని గర్భిణి స్త్రీలైతే రక్తహీనత తగ్గించడానికి భోజనంలో సమతుల ఆహారం అనగా పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యలు, పండ్లు,పాలు,మాంసం,మొదలైనవి తీసుకోవాలని అదేవిదంగా వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో తీదేడు క్లస్టర్ అంగన్వాడి సూపర్వైజర్ ఎలుగాపురి అంజమ్మ,అంగనివాడి టీచర్స్, ఎర్రాడి వెంకటమ్మ, ,స్వప్న, లక్ష్మీ,కవిత, ఆయాలు,ఆశ వర్కర్స్ అంజమ్మ, భాగ్యమ్మ, బాలింతలు, పిల్లల తల్లులు ,గ్రామ ప్రజలు తదితరులు

# మ్యూచువల్ ఫండ్స్‌తో మతిపోయే రాబడి రిస్క్ లేని ది బెస్ట్ పెట్టుబడి ఎంపిక ఇదే

మ్యూచువల్ ఫండ్స్ అనేవి ముందుగా నిర్ణయించిన లక్ష్యాలకు అనుగుణంగా రాబడిని అందిస్తాయి. ఫండ్‌లోని నిర్దిష్ట హెూల్డింగ్‌లపై వ్యక్తిగత నియంత్రణ పరిమితంగా ఉంటుంది. ఈ ఫండ్‌లు చిన్న పెట్టుబడి మొత్తాలతో సహా విస్తృతమైన పెట్టుబడిదారులకు బాగా సరిపోతాయి. అయితే పీఎంఎస్‌లు పెట్టుబడులు గణనీయమైన పెట్టుబడి మిగులును కలిగి ఉన్న అధిక నికర-విలువ ఉండే వ్యక్తుల కోసం రూపొందించబడ్డాయి. సాధారణంగా రూ.25 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులకు పీఎంఎస్‌లు అనువుగా ఉంటాయి. కష్టపడి సంపాదించిన సొమ్ముకు మంచి రాబడి కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటూ ఉంటారు. ఇందుకోసం వివిధ పెట్టుబడి మార్గాలను ఎంచుకుంటూ ఉంటారు. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సేవలు, మ్యూచువల్ ఫండ్‌లు రెండూ దీర్ఘకాలిక పెట్టుబడి వృద్ధికి మార్గాలుగా పనిచేస్తాయి. అయితే విభిన్న పెట్టుబడిదారుల ప్రొఫైల్‌లు, అవసరాలను లక్ష్యంగా చేసుకుంటాయి. మ్యూచువల్ ఫండ్స్ అనేవి ముందుగా నిర్ణయించిన లక్ష్యాలకు అనుగుణంగా రాబడిని అందిస్తాయి. ఫండ్‌లోని నిర్దిష్ట హెూల్డింగ్‌లపై వ్యక్తిగత నియంత్రణ పరిమితంగా ఉంటుంది. ఈ ఫండ్‌లు చిన్న పెట్టుబడి మొత్తాలతో సహా విస్తృతమైన పెట్టుబడిదారులకు బాగా సరిపోతాయి. అయితే పీఎంఎస్‌లు పెట్టుబడులు గణనీయమైన పెట్టుబడి మిగులును కలిగి ఉన్న అధిక నికర-విలువ ఉండే వ్యక్తుల కోసం రూపొందించబడ్డాయి. సాధారణంగా రూ.25 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులకు పీఎంఎస్‌లు అనువుగా ఉంటాయి. ముఖ్యంగా పెట్టుబడిదారులు పెట్టుబడి వ్యూహం, సెక్యూరిటీల ఎంపికపై ఎక్కువ నియంత్రణను కలిగి ఉంటారు ఈ నేపథ్యంలో పీఎంఎస్, మ్యూచువల్ ఫండ్స్ మధ్య ప్రధాన తేడాలను ఓ సారి తెలుసుకుందాం. ప్రారంభంలో పీఎంఎస్ మరింత డైనమిక్ విధానాన్ని అనుమతిస్తుంది. పోర్ట్‌ఫోలియో మేనేజర్‌లు వివిధ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లలో (లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్, స్మాల్-క్యాప్) ముందుగా నిర్వచించిన పథకం ద్వారా నిర్బంధించబడకుండా పెట్టుబడి పెట్టే అవకాశం ఉంటుంది. మార్కెట్ స్పెక్ట్రం అంతటా మేనేజర్ అవకాశాలను గుర్తిస్తే ఈ సౌలభ్యం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే పారదర్శకత లేకపోవడం పీఎంఎస్‌లకు ప్రతికూల అంశంగా ఉంటుంది. విభిన్న ఆస్తి వర్గీకరణలు, కేటాయింపులతో మ్యూచువల్ ఫండ్స్ కాకుండా పీఎంఎస్ పోర్ట్‌ఫోలియోలో ఆస్తి కేటాయింపు వ్యూహాన్ని అర్థం చేసుకోవడం పెట్టుబడిదారులకు మరింత సవాలుగా ఉంటుంది. కొన్ని పీఎంఎస్ పథకాలు పనితీరులో పోల్చదగిన మ్యూచువల్ ఫండ్‌లను అధిగమించినప్పటికీ, అన్నీ స్పష్టంగా నిర్వచించిన ఆదేశాలు, నిర్వహణ కోసం మార్గదర్శకాలతో మ్యూచువల్ ఫండ్స్‌లా ఒకే స్థాయి విశ్వసనీయత, అంచనాను అందించలేవు. అందువల్ల మీ పెట్టుబడి లక్ష్యాలకు సరిపోయే విధానాన్ని ఎంచుకోవడం మరియు మీ రిస్క్ ప్రొఫైల్‌కు దాని




అనుకూలతను అంచనా వేయడం చాలా ముఖ్యం. పెట్టుబడికి మ్యూచువల్ ఫండ్స్ ది బెస్ట్ తక్కువ పెట్టుబడి పరిమితులు మ్యూచువల్ ఫండ్‌లు సాధారణంగా పీఎంఎస్‌తో పోల్చితే తక్కువ కనీస పెట్టుబడి అవసరాలను కలిగి ఉంటాయి. పర్యవసానంగా వారు ప్రారంభానికి నిరాడంబరమైన మూలధనంతో సహా పెట్టుబడిదారుల విస్తృత స్పెక్ట్రమ్‌కు అందుబాటులో ఉంటారు. మ్యూచువల్ ఫండ్స్ సాధారణంగా పీఎంఎస్‌కు విరుద్ధంగా తక్కువ ఫీజులను కలిగి ఉంటాయి. వారు సాధారణంగా నిర్వహణ, కార్యాచరణ ఖర్చులను కలిగి ఉండే వ్యయ నిష్పత్తులను వసూలు చేస్తారు. దీనికి విరుద్ధంగా పీఎంఎస్ అధిక నిర్వహణ రుసుములను కలిగి ఉంటుంది. తరచుగా రాబడిపై ఆధారపడిన పనితీరు రుసుములను కలిగి ఉంటుంది. పెట్టుబడి వ్యూహాలు మ్యూచువల్ ఫండ్‌లు ముందే నిర్వచించబడిన పెట్టుబడి లక్ష్యాలు, వైవిధ్యీకరణ వ్యూహాలకు కట్టుబడి ఉంటాయి. ఇది మొత్తం పోర్ట్‌ఫోలియోపై ఏదైనా వ్యక్తిగత భద్రతకు సంబంధించిన పనితీరు ప్రభావాన్ని తగ్గించడం ద్వారా వివిధ ఆస్తి తరగతులు, రంగాల్లో ప్రమాద వ్యాప్తిని సులభతరం చేస్తుంది. యూనిఫాం రిపోర్టింగ్ మ్యూచువల్ ఫండ్స్ తమ హెూల్డింగ్స్, పనితీరును వెల్లడిస్తూ ఆవర్తన, ప్రామాణిక నివేదికలను అందిస్తాయి. ఈ పారదర్శకత పెట్టుబడిదారులకు ఫండ్‌కు సంబంధించిన కూర్పును గ్రహించి దాని పరిణామాన్ని పర్యవేక్షించడానికి అధికారం ఇస్తుంది. ఫండ్ మేనేజర్‌లు మ్యూచువల్ ఫండ్‌లను అనుభవజ్ఞులైన ఫండ్ మేనేజర్‌లు పర్యవేక్షిస్తారు. స్థాపించి ట్రాక్ రికార్డ్‌లతో డైరెక్టర్ల బోర్డుకి జవాబుదారీగా ఉంటారు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# కొబ్బరి సాగుతో ఏళ్ల తరబడి రాబడి.. తక్కువ ఖర్చుతో లక్షల్లో సంపాదన


కొబ్బరి సాగుకు కూడా పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం ఉండదు. పెద్దగా ఖర్చు కూడా ఉండదు. తక్కువ ఖర్చుతో ఏళ్ల తరబడి లక్షలు సంపాదించుకోవచ్చు. ఏడాది పొడవునా కొబ్బరి దిగుబడినిస్తుంది. అయితే కొబ్బరిలో అనేక జాతులు చాలా ఉన్నాయి. అనువైన రకాలన ఎంచుకోవడం వల్ల ఏడాది పొడవునా దిగుబడిని పొందవచ్చు. అలాగే కొబ్బరి సాగులో పురుగుమందులు, ఖరీదైన ఎరువులు అవసరం లేదు. అయితే, ఎరియోఫైట్స్, తెల్ల పురుగులు కొబ్బరి మొక్కలను దెబ్బతీస్తాయి. కొబ్బరికాయను భారతదేశం అంతటా విక్రయిస్తారు. శుభ, అశుభ కార్యక్రమాలకు భారతదేశంలో కచ్చితంగా వినియోగిస్తారు. కొబ్బరి ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 21 రాష్ట్రాల్లో కొబ్బరి సాగు చేస్తున్నారు. కొబ్బరి సాగుకు కూడా పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం ఉండదు. పెద్దగా ఖర్చు కూడా ఉండదు. తక్కువ ఖర్చుతో ఏళ్ల తరబడి లక్షలు సంపాదించుకోవచ్చు. ఏడాది పొడవునా కొబ్బరి దిగుబడినిస్తుంది. అయితే కొబ్బరిలో అనేక జాతులు చాలా ఉన్నాయి. అనువైన రకాలన ఎంచుకోవడం వల్ల ఏడాది పొడవునా దిగుబడిని పొందవచ్చు. అలాగే కొబ్బరి సాగులో పురుగుమందులు, ఖరీదైన ఎరువులు అవసరం లేదు. అయితే, ఎరియోఫైట్స్, తెల్ల పురుగులు కొబ్బరి మొక్కలను దెబ్బతీస్తాయి. అందువల్ల రైతులు దీనిపై కూడా శ్రద్ధ వహించాలి. కాబట్టి కొత్తగా వ్యవసాయం ప్రారంభించాలని కోరుకునే వారు కచ్చితంగా కొబ్బరి సాగు చేస్తే మంచి ఫలితాలను పొందవచ్చు. దేశంలో అనేక రకాల కొబ్బరికాయలు ఉన్నప్పటికీ, ప్రధానంగా మూడు రకాలు మాత్రమే కనిపిస్తాయి. లాంగ్ వెరైటీ కొబ్బరికాయలు పరిమాణంలో అతి పెద్దవి, ఎక్కువ జీవితకాలం కూడా ఉంటాయి. ఇది మాత్రమే కాదు. సాంప్రదాయేతర ప్రాంతాల్లో కూడా సులభంగా పెంచవచ్చు. చిన్న సైజు కొబ్బరికాయలు జీవితకాలం పొడవైన కొబ్బరికాయల కంటే తక్కువగా ఉంటుంది చిన్న సైజు కొబ్బరికాయల సాగుకు ఎక్కువ నీరు అవసరం. అలాగే ప్రత్యేక శ్రద్ధతో సాగు చేయాల్సి ఉంటుంది. హైబ్రిడ్ కొబ్బరికాయలు ఇటీవల కాలంలో అత్యంత ప్రజాదరణ పొందాయి. ముఖ్యంగా నీటి కోసమే సాగు చేసే రకంగా దీన్ని పేర్కొనవచ్చు. అయితే కొబ్బరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓసారి తెలుసుకుందాం. కొబ్బరి సాగుకు ఇసుక నేల అవసరం. ఇది నలుపు, రాతి నేలలో సాగు చేయకూడదు. ముఖ్యంగా సాగు కోసం పొలంలో మంచి నీటి సదుపాయం ఉండాలి. సాధారణ ఉష్ణోగ్రతతో పాటు కొంచెం వెచ్చని వాతావరణం అవసరం. అదే సమయంలో నీటి సదుపాయం కావాల్సి ఉన్నా సాగుకు ఎక్కువ నీరు అవసరం



లేదు. వర్షపు నీటిని ఒడిసిపట్టుకుంటే కొబ్బరిని సాగు చేయవచ్చు. సాధారణంగా 9 నుంచి 12 నెలల వయసున్న మొక్కలను నాటడానికి ఉపయోగిస్తారు. అలాంటి రైతులు 6-8 ఆకులు ఉండే మొక్కలను ఎంచుకోవాలి. 15 నుంచి 20 అడుగుల దూరంలో కొబ్బరి మొక్కలు నాటవచ్చు. కొబ్బరి వేర్ల దగ్గర నీరు నిల్వ ఉండకూడదని గుర్తుంచుకోవాలి. జూన్ మరియు సెప్టెంబర్ మధ్య కొబ్బరి మొక్కలు నాటవచ్చు. కొబ్బరి మొక్కలు నాటేటప్పుడు చెట్టు వేర్లలో నీరు చేరకుండా చూసుకోవాలి. వర్షాకాలం తర్వాత కొబ్బరి చెట్లను నాటడం మంచిది కొబ్బరి మొక్కలకు 'డ్రిప్ పద్ధతి' ద్వారా నీటిని అందించాలి. 'డ్రిప్ పద్ధతి'తో మొక్కకు సరైన మొత్తంలో నీరు అందుతుంది. అలాగే మంచి దిగుబడి వస్తుంది. అధిక నీటి కారణంగా కొబ్బరి మొక్క కూడా చనిపోవచ్చు. కొబ్బరి మొక్కల వేర్లు ప్రారంభంలో తేలికపాటి తేమ అవసరం. వేసవి కాలంలో మొక్కకు మూడు రోజుల వ్యవధిలో నీరు పెట్టాలి. శీతాకాలంలో వారానికి ఒక నీటిపారుదల సరిపోతుంది. కొబ్బరి మొక్కలు మొదటి 3 నుండి 4 సంవత్సరాల వరకు సంరక్షణ అవసరం. కొబ్బరి మొక్క 4 సంవత్సరాలలో ఫలాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. కొబ్బరి పిందె దగ్గర నుంచి కాయగా మారడానికి 15 నెలల కంటే ఎక్కువ సమయం పడుతుంది.

# మీ ఇంటి ఆవరణలో ఖాళీ స్థలం ఉందా.? ఈ పంట వేస్తే లక్షలు కాదు.. ఏకంగా కోట్లు సంపాదించొచ్చు

రోజురోజుకూ వ్యవసాయ రంగంలో నూతన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కొత్త కొత్త ఆలోచనలతో కొందరు యువ రైతులు విదేశాలలో పండించే పంటలను సైతం మన ప్రాంతాలలో పండిస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ లాభాల బాటలో నడుస్తున్నారు. అంతేకాకుండా పలువురి రైతులకు ఆదర్శంగా నిలుస్తూ.. రోజురోజుకూ వ్యవసాయ రంగంలో నూతన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కొత్త కొత్త ఆలోచనలతో కొందరు యువ రైతులు విదేశాలలో పండించే పంటలను సైతం మన ప్రాంతాలలో పండిస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ లాభాల బాటలో నడుస్తున్నారు. అంతేకాకుండా పలువురి రైతులకు ఆదర్శంగా నిలుస్తూ.. వారికి సైతం ఆ కొత్తరకం విదేశీ పండ్ల సాగు చేయడంలో మెళు కువలను వివరిస్తూ వ్యవసాయాన్ని పండగలా మార్చే ఆలోచన చేస్తున్నాడో యువ రైతు. ఇంతకీ అంత ఎక్కువ లాభాలు తీసుకొచ్చే విదేశీ పండ్ల సాగు ఏంటని అనుకుంటున్నారా.? దాని కెందుకంత డిమాండ్..! ఏ దేశాలలో ఆ పండ్ల సాగు చేస్తారు..! ఈ వివరాలు ఇపుడు తెలుసుకుందామా.. వివరాల్లోకి వెళ్తే.. ఏలూరు జిల్లా పోలవరం మండలం మామిదిగుండు గ్రామానికి చెందిన యువ రైతు వెంకట్.. అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉన్న గ్యాక్ ఫ్రూట్(%+ఖుఎ ఖీతీబఖ్%) పంటను పండిస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నాడు. తనకున్న కొద్దిపాటి ప్రాంతంలో పండ్ల సాగు చేస్తున్నాడు వెంకట్. వియత్నాంలో అత్యంత ప్రాముఖ్యం కలిగిన పండ్ల సాగు గ్యాక్ ఫ్రూట్. దీనిని హెవెన్ ఫ్రూట్‌గా పిలుస్తారు. ముఖ్యంగా వియత్నాం, మలేషియా, థాయిలాండ్ దేశాలలో ఈ పంటను సాగు చేస్తున్నారు. వియత్నాం, చైనా దేశాలలో సంప్రదాయ వైద్య విధానంలో గ్యాక్ ఫ్రూట్ రసాలను ఉపయోగిస్తారు. ఈ పండు బీటా కెరోటిన్, ఒమేగా, కొవ్వు ఆమ్లాలను ఎక్కువగా కలిగి ఉంటుంది. మనదేశంలో గ్యాక్ ఫ్రూట్‌ను కేరళ రాష్ట్రంలో పండిస్తున్నారు. అయితే వెంకట్ గ్యాక్ ఫ్రూట్ పంట సాగును సోషల్ మీడియాలో చూసి ఆ పంటను తమ ప్రాంతంలో పండించాలనుకున్నాడు. కేరళలో ఈ పంటను పండించే రైతులను సంప్రదించి అక్కడ నుంచి మొక్కలను తెప్పించాడు. తన ఇంటి ఆవరణలో



గల 1000 గజాల స్థలాన్ని పంట సాగుకు సిద్ధం చేశాడు. 300 మొక్కలను కేరళ నుంచి తీసుకువచ్చాడు. అయితే అది తీగజాతి మొక్క కావడంతో ఎంచుకున్న స్థలంలో సాంప్రదాయ పద్ధతుల్లో పందిళ్లు ఏర్పాటు చేసి గత సంవత్సరం నవంబర్‌లో మొక్కలు నాటాడు. అయితే ఈ పండులో ప్రత్యేక లక్షణం ఉంది. దాని పక్వదశను వివిధ రకాల రంగుల్లో అది మనకు కనిపిస్తుంది. ప్రకాశవంతమైన ఎరుపురంగులోకి మారినప్పుడు పంట కోయడానికి సిద్ధంగా ఉందని గుర్తించవచ్చు. అలాగే ఈ మొక్కలలో ఆడ, మగ రకాలు ఉంటాయి. రైతులు పంటపొలాల్లో వీటిని పక్కపక్కనే నాటితే పరాగసంపర్కం చెందుతాయి. సహజంగా కీటక పరాగసంపర్కానికి బదులుగా చేతితో మొక్కలను పరాగసంపర్కం చేసినప్పుడు మెరుగైన దిగుబడి వస్తుంది.

# పసిపాపను చేనులో వదిలేసిన కన్న తల్లి



జనసముద్రం న్యూస్ భీమిని మార్చి 22 ఆడపిల్ల భారం అనే సామాజిక జఢ్యం ఇంకా తొలగిపోవడం లేదు. ఆశ్చర్యంగా ఆడపిల్ల పుట్టిందని కన్న తల్లే చేనులో వదిలేసిన ఘటన మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కేస్లాపూర్ గ్రామ శివారులో పుట్టిన 8 నెలల పైన వయస్సున్న అడ శిశువును చేనులో వదిలేసిన అవాంఛనీయ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఓ మహిళా బుధవారం రాత్రి చేనులో పడేసినట్లు తెలిసింది .మధ్యాహ్నం కుక్కలు సుమారు అర కి.మీ. దూరం లాక్కెళ్లి మరో చెనులో పడేశాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై విజయ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అప్పటికే శిశువు మృతి చెందింది. కుక్కలు లాక్కెలడంతో ఒక కాలు పూర్తిగా తినగా మరో కాలు పాదాన్ని తినేశాయి. గ్రామానికి చెందిన గొలుసుల గంగ ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. సదరు మహిళా ఆశా కార్యకర్తకు చెందిన రిజిస్టర్ లో గర్భిణీ గా పేరు నమోదు చేసుకోకపోవడం గమనార్హం. ఆర్ ఎం పి అన్ని తానే ఓ ఆర్ ఎం పి గర్భం దాల్చిన



సమయం నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని అతడే చూస్తాడు.దీనికి ఉదాహరణే పైన పేర్కొన్న ఘటన .ఇంతవరకు ఆ మహిళ ఆశ కార్యకర్త రిజిష్టరులో పేరును నమోదు చేసుకోకపోవడం. అమాయక రోగులను పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులకు పంపించి కమీషన్లు తీసుకుంటున్నాడని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.




# ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఉండాలని విన్నపం- సినీనటి అనసూయ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 21మానుకోటలో రజాకార్ చిత్ర యూనిట్ పర్యటనలో సామాజిక అంశంసామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ చేపట్టిన- ప్రతి రైలు లోఐదు సాధారణ బోగీలు ఉండాలని దేశవ్యాప్త ప్రధానమంత్రి కి కోటి ఉత్తరాల కార్యక్రమానికి మద్దతువ్యక్తిగత అవసరాలు మరియు ఉద్యోగ బాధ్యతల నిర్వహణ నిమిత్తం ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశం వెళ్ళే వారు నిత్యం రైలు ప్రయాణం చేసే వారు ఒకటి లేదా రెండు జనరల్ బోగీలో ప్రయాణం చేయడం ఎంతో ఇబ్బందితో కూడుకొన్నదని సినీ నటి అనసూయ ఆవేదన వ్యక్తం చేశారు, గురువారం నాడు రజాకార్ డైరెక్టర్, సంగీత దర్శకుడు లతో కలిసి మానుకోట లక్ష్మి థియేటర్ కు వచ్చిన అనసూయ అయిదు సాధారణ బోగీల సాధన సమితి ఆధ్వర్యంలో ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత మరియు సుఖమయ ప్రయాణం కోసం ప్రతి రైలుకు అయిదు సాధారణ బోగీల ఏర్పాటు చేయుటకు సంబంధిత రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని కోరినారు. ప్రతి రైలులో అయిదు జనరల్ బోగీలు ఉండాలని కోరుతూ ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమంలో భాగంగా తయారుచేసిన పోస్టర్లు బ్యానర్లను సినీనటి అనసూయ ఆవిష్కరించి కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ థియేటర్ యాజమాన్యం డాక్టర్ రంజిత్ రెడ్డి రజాకార్ డైరెక్టర్ సత్యనారాయణ, సంగీత దర్శకుడు బయ్యారం వాసి విక్కి, క్యారెక్టర్ ఆర్టిస్టు శివం లతోపాటు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.





**రైల్వే కోడూర్ తెలుగుదేశం ఇంచార్జ్**

**'ముక్కారూపానంద రెడ్డి.." ఆహ్వానం మేరకు విచ్చేసిన "నారా భువనేశ్వరి"**

## "నారా భువనేశ్వరి అమ్మ"రాకతో ముక్కావారిపల్లిలో పండగ వాతావరణం మొదలైంది

## ఇసుకేస్తే రాలనంత విధంగా అభిమానులు రావడం



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మార్చి 21 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లికు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు. సతీమణి నారా భువనేశ్వరి రాక సందర్భంగా.. రైల్వే కోడూర్ తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి ఆహ్వానం మేరకు నారా భువనేశ్వరి రావడం జరిగినది, ముక్కారూపానంద రెడ్డి ఇన్చార్జి ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి రావడంతో.. ముక్క వారి పల్లి ఆంజనేయస్వామి గుడి వద్ద అశేష జన వాహినితో జన సముద్రంగా మారడం...! కని విని ఎరగని విధంగా ..ఇసుకేస్తే రాలనంత నాయకులు అభిమానులు రావడం.. నాలుగు వేలకు పైచిలుక జనవాహీనులతో ఈ కార్యక్రమం సక్సెస్ కావడం... తెలుగుదేశం జనసేన బిజెపి మరియు ఇతర పార్టీ నాయకులు కూడా రావడం పార్టీ కార్యకర్తలు పార్టీల నాయకులు మరియు ఆడవాళ్లు మాత్రమే 200 మందికి పైబడి రావడం.. ఆశ్చర్యం అనిపిస్తున్నది, అంతేగాక ఈ జనాన్ని చూసిన "నారా భువనేశ్వర్ అమ్మ" తడబడుతూ, మేము అన్నా, మా పార్టీ అన్నా.. ఇంత ఆదర అభిమానం ఉన్న జనాలను ఇక్కడే చూస్తున్నాను అంటూ చెప్పుకొచ్చారు, అక్కడ వచ్చిన జనవాహిని "ముక్కారూపానంద రెడ్డికి జై జై అంటూ నినాదాలతో హెూరెత్తి పోయేలాగా అభిమానులు కేరింతలు పెట్టడం" అక్కడ కూర్చున్న జనాలు ఒక్క తూరిగా పైకి లేచి చిందులు వేశారు. యువకులు అభిమానులు సుమారు 200 బైకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరిని అభిమానంతో ముక్క రూపనంద్ రెడ్డి, సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మీ వారు, మరియు" తెలుగుదేశం యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి" అందర్నీ పలకరిస్తూ వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు చేసి ప్రతి ఒక్కరిని పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ భోజనం తిన్న తరువాత మీరు వెళ్ళవలెను, అని ఆప్యాయతతో వచ్చిన ప్రతి ఒక్కరికి వాటర్ బాటిల్ , మజ్జిగ, ఇవ్వడం జరిగినది, అక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఆనందముతో ఆప్యాయతతో వారి కుటుంబాన్ని ఆనందభాష్పాలతో దీవించడం జరిగినది ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గంలో మండలాల నాయకులు అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ జగన్మోహన్ రాజు, మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి, మూడు పార్టీ పెద్దలు, అభిమానులు ఇతర పార్టీ నాయకులు తండోపతండాలుగా రావడం జరిగినది.